# మనసుంటే చెప్పవే ఓ మానసా!

"తనకు జరిగే అన్యాయం తన శత్రువుకు కూడా వద్దని భావించే కరుణామయి స్త్రీ"

"మానసా! భుజంగరావుగారు కబురుచేశారు. ఏదో ఉద్యోగం వుందంట – వెళ్ళి కనుక్కురా" అంది శారద పాపకు పౌడరు రాస్తూ.

బదులేమి ఇవ్వకుండా పుస్తకాలు సర్దింది మానస.

ఏ సమాధానం చెప్పని మానసకేసి కోపంగా చూస్తూ "కూర్చొని తింటానికి నీ బాబుసొమ్మేమి లేదు ఇక్కడ. వెళ్ళి ఆ ఉద్యోగం సంగతి కనుక్కొని అదైనా నిలుపుకో. ఆయన మంచిమనిషి కాబట్టి ఏదో ఒక ఉద్యోగం చూడటం, నీవు చేయకుండా పోవడం. ఈసారి ఉద్యోగంలో చేరకపోతే ఇంట్లో వుండనవసరంలేదు" అని విష్కర్షగా చెప్పింది శారద.

శారద మాటలకు కన్నీరు వస్తుండగా "అదికాదు వదినా, ఆయన ప్రవర్తన సరిగ్గా వుండటంలేదు. చాలా అసభ్యంగా వుంటోంది" అంది మానస.

"ఉండదమ్మా! వుండదు. ఎందుకుంటుంది? పిలిచి ఉద్యోగం ఇస్తున్నాడు కదా! అందుకనే ఆయన ప్రవర్తన మంచిది కాదని తప్పించుకోవాలని చూస్తున్నావు. నీ కల్లబొల్లి మాటలకు నేను కరగను. నోర్మూసుకుని వెళ్ళి మాట్లాడు" అంది శారద.

మౌనంగా లేచి భుజంగరావుగారింటికి బయలుదేరింది మానస.

* * *

'రామ్మా! రా!' అని ఆప్యాయంగా పలుకరించింది అన్నపూర్ణ. ఆమె ఆప్యాయత, కళ్ళలోని కరుణను చూస్తుంటే ఇటువంటి బంగారంలాంటి భార్యను మోసం చేయడానికి ఆ మనిషికెట్లా మనసొప్పుతుందో అర్థంకాదు మానసకు.

"మీ అంకుల్ పైన వున్నారు. నీతో మాట్లాడాలని కబురు చేశారు. పైకి వెళ్ళమ్మా" అంది అన్నపూర్ణ.

"మీరు రండి ఆంటీ" అంది మానస.

"ఇన్నిరోజుల పరిచయమైనా అంత మొహమాటం ఎందుకమ్మా? అంకుల్ పైన ఎదురుచూస్తుంటారు వెళ్ళమ్మా" అని లోపలికి వెళ్ళిపోయారు.

విధిలేక పైకి వెళ్ళింది మానస.

అడుగుల చప్పుడు విని "ఓ మానసా! మవ్వా రా! రా! నీకోసమే ఎదురుచూస్తున్నా" అన్నాడు భుజంగరావు.

సమాధానం చెప్పకుండా నేలవైపు చూస్తున్న మానస నుద్దేశించి "నీవంటే నాకు చాలా ఇష్టం. ఇకనైనా ఒప్పుకో నా షరతులకు" అన్నాడు.

ఆ ప్రశ్న విననట్లే "ఏదో ఉద్యోగం వుందన్నార టకదా!" అని అంది మానస.

"మానసా! నీవు నన్ను దాటి ఎక్కడికీ వెళ్ళలేవు. నీకు ఉద్యోగం తప్పనిసరి. ఈ ఊరికే పెద్ద బిజినెస్ మేగ్నెట్ అయిన నన్ను కాదని నీకెవ్వరూ ఉద్యోగం ఇవ్వరు. ఆఫ్ట్రాల్ పదవతరగతి పాసైన నీకు ఎక్కడైనా ఉద్యోగం సంపాదించే స్థితి వుందనుకోను. కాబట్టి నీకు ఏ దారి లేక నా దారిలోకే రావాలి" అన్నాడు భుజంగరావు.

అవమానంతో మొహమంతా కందిపోగా వడివడిగా బయటకు వచ్చేసింది మానస

* * *

చెదరిన మనసుకు ఊరట

(తరువాయి 64 పేజీలో)



# సాహితీ గళ్ళ నుడికట్టు (17)

**బహుమతి రూ. 200/-**

కూర్పు : గాయత్రి

'గళ్ళ నుడికట్టు' పోటీలో పాల్గొనేవారు ఇక్కడ ఇచ్చిన గళ్ళనే ఉపయోగించి తుడుపులు, కొట్టివేతలు లేకుండా పూర్తిచేసి, మా కార్యాలయానికి ఈ నెల 20వ తేదీలోగా అందేలా పంపాలి. విజేతలు నలుగురికన్నా ఎక్కువమంది వుంటే లాటరీ వేసి నలుగురు లక్కీ విజేతలను ఎంపికచేసి బహుమతి సొమ్ము ఒక్కొక్కరికి రూ. 50/–లు చొప్పున అందజేస్తాము.

– ఎడిటర్

పేరు: ..............................

చిరునామా: ..............................

..............................

..............................

..............................



ఆధారాలు

**అడ్డం:** 1. ఇంటిని కట్టే పక్షి 4. వివాదాస్పద రచయిత్రి 6. అస్తవ్యస్తమైన కన్ను 7. మార్గం 8. పల్లెటూర్లలో ఇంటింటా తిరిగి కథలు చెప్పేవారు 10. అటు మంచి పూలు 12. బాగా మెలకువ తెలిసినవాడి చివరి అక్షరం లేదు 13. మన దేశంపై దాడి చేసిన సుల్తానులు 16. బలవత్తరమైన ఆహారం (వరి, గోధుమలాగే) 17. వంటింట్లో వుండేది 19. ఇది ఎక్కువయితే పిల్లలు చెడిపోతారు (అస్తవ్యస్తం) 20. శ్రమకు మరో రూపం.

**నిలువు:** 1. పార్వతి 2. పాడేవాడి చివరి అక్షరం లేదు 3. అగ్నికి మరో పేరు 5. ఉత్తమ నటి అవార్డు పొందిన నటి (తెలుగులో) 9. ఇది ఒక పురాణం 11. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో బ్రిటిష్ ప్రధాని 12. మహర్షి 14. ఇదుంటే మార్గముండకపోదు! 15. సుగ్రీవుని సేనాపతి 18. కవులు, సంపాదకులు, నవలా రచయితల అంతర్జాతీయ సంఘం పేరు (ఇంగ్లీషు మాట)

## జులై నెల గళ్ళ నుడికట్టు ఫలితాలు

ఆల్ కరెక్టు వ్రాసినవారిలో నలుగురి పేర్లు డ్రా తీశాము. విజేతలు: 1. వై. విజయలక్ష్మి, తిరుపతి; 2. ఎ. శారద, బెల్లంపల్లి; 3. జి. సుచరిత, రాయచూర్; 4. సి.వి.టి. రాధ, అనంతపురం.

మిగిలినవారికి మా అభినందనలు.



23వ పేజీ తరువాయి)

పొందాలని పార్కులోకి వచ్చి కూర్చుంది మానస. ఎంత కాదన్నా ఇంతకుముందు జరిగిన విషయమే మదిలో మెదలుతోంది. తండ్రిలాంటి వయసున్న మనిషి ఎంత నీచంగా మాట్లాడాడో గుర్తుకువస్తే కన్నీటికి ఆనకట్ట వేయడం కూడా సాధ్యం కాలేదు.

తీవ్రమైన ఆలోచనలతో వున్న మానసకు చిరపరిచయమైన గొంతు వినిపించడంతో ఇహలోకంలోకి వచ్చింది.

ఆ గొంతు వినిపించిన దిశవైపు చూడగా వారు నీలిమ, రాజేష్‌లు.

నీలిమ భుజంగరావు ఏకైక కుమార్తె. రాజేష్ బాగా పలుకుబడి వున్న ధనవంతుడి కుమారుడు, నయవంచకుడు. అటువంటి రాజేష్‌తో నీలిమకెట్లా పరిచయమో అర్థం కాలేదు మానసకు.

వాళ్ళ మాటలు వద్దన్నా వినిపించసాగాయి. రాజేష్ ఈరోజు సాయంత్రం గెస్టుహౌస్‌కు రమ్మని నీలిమను ప్రాధేయపడుతున్నాడు. ఎట్టకేలకు నీలిమ అంగీకరించింది.

నీలిమ ఈ సాయంత్రం అక్కడికి వెళితే ఏమౌతుందో మానసకు బాగా తెలుసు. ఒక్కసారిగా మానస మనసు కసితో ఊరట పొందింది.

'ఆడపిల్ల శీలం విలువ, బాధ ఏమిటో ఈ రాజేష్‌వల్ల భుజంగరావుకు బాగా తెలుస్తుంది' అనుకుని సంతృప్తిగా ఇంటికి బయలుదేరింది మానస.

దారిలో హఠాత్తుగా అన్నపూర్ణ గుర్తుకువచ్చింది. ఏ సహాయం కావాలన్నా నిండు మనస్సుతో అందించే ఆమె నిర్మలత్వం గుర్తుకువచ్చింది. స్వచ్ఛంగా నవ్వుతూ 'అక్కలేని లోటు నీవు తీరుస్తున్నావు మానసక్కా' అనే నీలిమ అభిమానం గుర్తుకువచ్చింది.

ఒక్కక్షణం మనసు పశ్చాత్తాపం చెంది రాజేష్, నీలిమల విషయం అన్నపూర్ణగారికి చెప్పాలని తిరిగి వాళ్ళింటికి బయలుదేరింది మానస. ఒకవేళ తన మాటలు నమ్మకపోయినా సాయంత్రం గెస్ట్ హౌస్‌కి తీసుకెళ్ళి నీలిమను ఆ విషవలయం నుండి కాపాడాలనే నిశ్చయానికి వచ్చింది మానస.

– ఆర్.జె. లీల